# గెలుపు పక్కా.. మెజార్టీయే లెక్క..



గండ్ర వెంకట రమణారెడ్డికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

- ఓటు మీ బాధ్యత.. అభివృద్ధి నా బాధ్యత
- రైతులను సంపినోళ్లు కావాలా? సాదుకున్న కేసీఆర్ కావాలా ?
- రేవంత్ రోత మాటలు నమ్మవద్దు
- కాంగ్రెస్‌ని నమ్మితే కష్టాలే..
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్లలో ప్రజా ఆశీర్వాద యాత్ర

టేకుమట్ల, నవంబర్ 11 : నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా గెలుపు పక్కా అని, ఇక మెజార్టీ ఎంతో ఓట్ల లెక్కింపులో తెలుస్తుందని ప్రజలు నిండు మనస్సుతో తనను ఆశీర్వదిస్తున్నారని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం చిట్యాల మండలం (ప్రస్తుతం టేకుమట్ల మండలంలో కలిసినవి) కాల్వపల్లి, గిద్దెముత్తారంతో పాటు టేకుమట్ల మండలం రాఘవాపూర్, గర్మిళ్లపల్లి, కలికోటపల్లి, బోయినిపల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్ (వీ), ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావ్‌పల్లి గ్రామాల్లో గండ్ర ప్రజా ఆశీర్వాదయాత్ర చేపట్టారు. మహిళలు కోలాటం, మంగళ హారతులు, డప్పుచప్పుళ్లతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. నా పనితనం చూసి ఓటు వేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చేయడం బాధ్యతగా తీసుకుంటానని అన్నారు. కాంగ్రెస్‌లో వారి సమస్యలు పరిష్కరించుకోలేక ఢిల్లీకి వెళ్తున్నారని విమర్శించారు. ఇక ప్రజలను ఎలా పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు చూసినం, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్, సాగు, తాగు నీరు, రైతు బంధు, రైతు బీమా ఇచ్చి భరోసా ఇచ్చిందన్నారు. ఒకడు 3 గంటల కరెంట్ చాలు అంటే, మరొకడు వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్నారని, రైతులను సంపిన పార్టీల మాయమాటలు నమ్మితే గోసపడుతామన్నారు. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, జనవరి నుంచి రూ.400లకు గ్యాస్ ఇస్తుందన్నారు. సన్న బియ్యం, రైతు బంధు రూ.16 వేలకు పెంపు, పింఛన్ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు ఆర్థిక సాయం అందించడం తదితర బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. నూతన మండలంగా ఏర్పడిన టేకుమట్లకు ప్రభుత్వ కార్యాలయాలు తెచ్చానని, రోడ్లు వేయించానని, వరదలకు కొట్టుకుపోయిన వంతెను తాత్కాలికంగా పునరుద్ధరించానని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రవాణా కొనసాగిస్తానని అన్నారు. మీరు నాకు ఒక్క ఓటు వేస్తే నాతో పాటు నా సతీమణి గండ్ర జ్యోతి, కుమారుడు గౌతమ్‌రెడ్డి నిరంతరం మీ వెంటే ఉండి సేవ చేస్తామన్నారు. ఇప్పటికే జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు, పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇప్పించి ఎంతో మందిని ఉద్యోగస్తులను చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ప్రతి రోజూ అన్నం పెట్టి వారి ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రచారంలో జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, గొర్రె సాగర్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, కూర సురేందర్‌రెడ్డి, సట్ల రవి, మంచాల మొగిలి, లింగారెడ్డి, అంజిరెడ్డి, పోశాలు, మహిపాల్‌రెడ్డి, ఎన్ రవీందర్, లచ్చిరెడ్డి, రామారావు, జీ సారయ్య, సునీతారెడ్డి, విజేందర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీను, మొగిలి, మహే శ్, కుమార్, రాజు, ప్రవీణ్‌రావు, విఘ్నేశ్, అనిల్ పాల్గొన్నారు.

# మంథని గడ్డా..గులాబీ అడ్డా..

- కాంగ్రెస్ వస్తే అంధకారం
- మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం
- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

మంథని, నవంబర్ 11: మంథని గడ్డా..గులాబీ పార్టీకి అడ్డా.. ఇక్కడ గులాబీ జెండా ఎగురడం ఖాయం.. రాష్ట్రంలో మళ్లీ మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం' అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ధీమా వ్యక్తం చేశారు. అన్ని సర్వేలు ఇదే విషయం తేల్చి చెబుతున్నాయని పేర్కొన్నారు. మంథని రాజగృహలో కాటారం సబ్ డివిజన్ కిసాన్ రైతు సేవా సంఘానికి చెందిన 100 మంది, కాటారం మండలం గారెపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొండ వెంకటస్వామి, కొండ రాజేందర్, కొండ మహేశ్, గోగు స్వామి, మంథని మండలం అక్కెపల్లికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన మాజీ సర్పంచ్ మబ్బు ఓదెలు, నాయకులు పెయ్యాల తిరుపతి, అభిరాం, బుద్దార్థి వెంకటయ్య, పెయ్యాల రాజు, మబ్బు నరేశ్, సిద్ద రాకేశ్, పుట్టపాక గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కన్నూరి పుష్పలత-తిరుపతి, మహదేవపూర్ మండలం ఎన్కపల్లికి చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని సైతం తాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఈ నేపథ్యంలోనే అన్ని పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కార్యకర్తలు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వారికి అండగా ఉంటానని అన్నారు.



మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన అక్కెపల్లి గ్రామ నాయకులతో పుట్ట మధూకర్

## సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డీఈవో రాంకుమార్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 11: సైనిక్ స్కూల్ 6,9 తరగతుల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు డిసెంబర్ 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ఎన్ రాంకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది జనవరి 21న నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా 52 సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కరీంనగర్, హైదరాబాద్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రచారంలో అభివాదం చేస్తున్న బడే నాగజ్యోతి

# ప్రజలే నా బలం.. ఆస్తి..

- ధన బలం-జన బలానికి మధ్య పోటీ
- ప్రాణం ఉన్నంత వరకు అభివృద్ధికి పాటుపడతా
- బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

తాడ్వాయి, నవంబర్ 11 : ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, వారే తన బలం.. తన ఆస్తి అని, ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఆమె మండలంలోని రంగాపురం, బీరెల్లి, అంకంపల్లి, నర్సాపురం, దామరవాయి, పంబాపురం, కాటాపురం, గంగారం, తాడ్వాయి, కొండపర్తి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో పాటు మళ్లీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కాంగ్రెస్ మాటలు నమ్మొద్దన్నారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ స్థాయి నుంచి ప్రారంభమైందని, కేసీఆర్ దయ వల్ల అవకాశాలు పొందడంతో పాటు మండల ప్రజల ఆశీర్వాదంతో జడ్పీటీసీ, జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎదిగానన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వేడుకున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తున్నదని, పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ములుగు నియోజకవర్గ రూపురేఖలు మారుతాయని తెలిపారు. దశాబ్దాల కాలంగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణను వందేళ్ల వెనక్కి తీసుకుపోయిందన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు అర్రులు చాచి ఉన్నారని, ఈ క్రమంలో మోసపూరిత హామీలు, పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న ఈ పథకాలను అక్కడ ఎందుకు అమలు చేయడం లేదు? ఇక్కడ ఎలా అమలు చేస్తారని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు బాస్‌లు లేరని, ప్రజలే బాస్‌లని ప్రజలకు అవసరమైన పథకాలను కేసీఆర్ ఎవరి అనుమతి లేకుండానే అమలు చేస్తారన్నారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లయ్య, సర్పంచ్‌లు గౌరమ్మ, చంద్రం, సరిత, నాయకులు మోహన్ రావు, సలేందర్, సాంబయ్య, నారాయణ, రాజశ్రీ, రవి, నర్సయ్య, నర్సింగరావు, బంగారు సాంబయ్య, మనోజ్‌రెడ్డి, వంశీ, నిఖిల్, తిరుపతి పాల్గొన్నారు.

## తనిఖీ

గార్ల, నవంబర్ 11 : ఎన్నికల కోడ్ దృష్ట్యా గార్ల నుంచి డోర్నకల్ వెళ్లే దారిలో శనివారం పోలీసులు తనిఖీ చేశారు. కారులో తరలిస్తున్న రూ.64, 320 నగదును సీజ్ చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు.

Softpath System, LLC and Exceed Management Pvt. Ltd.,
WALK-IN-INTERVIEWS
Every Monday to Friday (5 PM - 8 PM IST)
WE ARE Hiring! Join Our Team
100 Openings
QUALIFICATIONS:
- Post Graduates / Graduates
- Minimum 3 Years of Experience in any field
- Excellent communication skills
PERKS/BENEFITS:
- Salary - Best in the Industry
- Health Benefits
- Incentives
If interested, send your resume to warangal@softpath.net
Contact: +91 93469 89743
SOFTPATHSYSTEM ACCELERATING GROWTH
OPTEVUS | WYDOR
Exceed Management Pvt Ltd (Subsidiary of Softpath System LLC) The IT and Management People
Walk-in @ 1st Floor, Chaitanya (Deemed to be University), Jagruthi Colony, Kishanpura, Hanumakonda - 506001, Telangana.

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు
కాకతీయ డిగ్రీ కళాశాల
(Affliated By Kakatiya University)
గ్రా॥ పస్రా, మం॥ గోవిందరావుపేట, జి॥ ములుగు. సెల్: 9989223489, 9059592076
REGULAR COURSES
B.Sc. (MPCS) E/M, B.Sc. (BZC) E/M, B.Com (Computer Applications) E/M, B.A. (EPP) E/M
OPEN DEGREE COURSES
B.Com (Gen) E/M, T/M, B.Com (Computer Applications) E/M, T/M,
B.A. (EPP, SPP, HEP, HPP) E/M, T/M, BLi.Sc (Bachelor of Library and Information Science)
OPEN P.G. COURSES
M.A. (Rural Development), M.A. (Sociology), M.Com E/M, T/M, MSW (Master in Social Work),
M.Sc. (Maths), M.Sc. (Psychology), (Master of Library and Information Science)